రోడ్లకు మరమ్మతులు చేయించాలని వినతి

జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలికి వినతిపత్రం అందజేస్తున్న మేయర్ పారిజాతానర్సింహారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 14 : రానున్న వినాయక చవితి ఉత్సవాల దృష్ట్యా గుంతలమయంగా మారిన బాలాపూర్ రోడ్లకు మరమ్మతులు చేయించాలని బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ అమ్రాపాలికి వినతి పత్రం అందజేశారు. బాలాపూర్ గణనాథుడి శోభాయాత్ర సందర్భంగా ఇబ్బందులు కలుగకుండా రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై వారు సానుకూలంగా స్పందించినట్లు మేయర్ పేర్కొన్నారు.

పేదల వివాహాలకు చేయూత

మన్సూరాబాద్, ఆగస్టు 14: నిరుపేదల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ చేయూతనందిస్తున్నది. రామంతాపూర్‌కు చెందిన నాను ప్రకాశ్, సుజాత దంపతుల కుమార్తె సోని, కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం, సింగాయిపల్లికి చెందిన రామాగౌడ్, నర్సవ్వ దంపతుల కుమార్తె వెంకటలక్ష్మీ వివాహాలు ఇటీవల నిశ్చయమయ్యాయి. నిరుపేద కుటుంబాలకు చెందిన వారి పెండ్లిళ్లకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా బుధవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఇరు కుటుంబాల వారికి పుస్తె, మట్టెలు, చీర, గాజులు అందజేశారు. పేదలకు సాయం అందించడం సంతోషాన్నిస్తుందన్నారు.

పేదలకు భరోసా.. సీఎంఆర్ఎఫ్

- సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 14 : ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన 35 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బుధవారం జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక వైద్యం చేయించుకోలేని వారికి ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. వివిధ కారణాలతో ప్రమాదాల బారినపడిన వారు, ఆరోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని వారికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించాలన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అందించినట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సీఎంఆర్ఎఫ్‌ను పేదలందరికీ అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, జంగయ్య, సుదర్శన్‌రెడ్డి, చారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మంత్రి పొంగులేటిని కలిసిన ఆటో క్యాబ్ డ్రైవర్లు

ఉప్పల్, ఆగస్టు 14: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో క్యాబ్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఇర్షాద్‌ఖాన్(ఉప్పల్ ఖాన్) సహకారంతో బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, ఆటో క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

- మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్

మలక్‌పేట, ఆగస్టు 14: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వినాయకచవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్ సూచించారు. పండుగల నేపథ్యంలో బుధవారం చాదర్‌ఘాట్‌లోని ఇంపీరియల్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మైత్రీ, పీస్ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, ఉత్సవకమిటీ సభ్యుల సమావేశంలో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గతేడాది మాదిరిగానే ఈసారి పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పక పాటించాలన్నారు. మండపాల ఎత్తు పెంచవద్దని సూచించారు. అనుమానస్పద వ్యక్తులుగానీ, వస్తువులుగానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నిమజ్జనోత్సవాలకు సంబంధించి విగ్రహాలను తరలించేందుకు వాహనాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుశాఖతో పాటు మైత్రీ, పీస్ కమిటీ సభ్యులు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, నారాయణరెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మండపాల నిర్వాహకులు, మైత్రీ, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మైత్రీ, పీస్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్‌లో మాట్లాడుతున్న తపాలాశాఖ టీఎం శ్రీలత

కందుకూరు,ఆగస్టు 14 : ప్రజలు తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ టీఎం శ్రీలత తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎం శ్రీలత మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచడానికి పోస్టల్‌శాఖ కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పోస్టల్ డిపార్టుమెంట్‌లో ప్రజలకు అనేక పథకాలను, సేవలను అందుబాటులో ఉంచుతున్నామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మూడు రోజుల పాటు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో శోభ, శేఖర్‌రెడ్డి, సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సైదాబాద్‌లో నేడు రక్తదాన శిబిరం

సైదాబాద్, ఆగస్టు 14 : తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 11 గంటలకు సైదాబాద్ రహదారి హనుమాన్ దేవాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిశోర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చునని పేర్కొన్నారు.

78th INDIA Independence Day
మా తోటి సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
అమరాగ్ హాస్పిటల్‌లో 24 గంటల అత్యవసర సేవలు అందించబడును.
మా యొక్క ప్రత్యేకతలు
జనరల్ మెడిసిన్ | దయాబెటాలజీ (మధుమేహం)
డెర్మటాలజీ | జనరల్ సర్జరీ
లాప్రోస్కోపిక్ సర్జరీ | గైనకాలజీ
గ్యాస్ట్రో ఎంటారాలజీ | ఎండోక్రైనాలజీ
ఆర్థోపెడిక్స్ (ఎముకలు) | న్యూరాలజీ
యూరాలజీ | నెఫ్రాలజీ
చిన్న పిల్లల విభాగం | ENT (చెవి, ముక్కు, గొంతు)
దంత విభాగం | అనాస్థీలాజి
క్రిటికల్ కేర్ | పాలీట్రామా
ఫిజియోథెరపీ | కార్డియాలజీ
మైక్రోబయాలజీ | పాథాలజీ
24 Hrs ICU, VENTILATOR, AMBULANCE
PHARMACY, DIAGNOSTIC CENTER
+91 8341489865, +91 8074947673
anuraghospital@gmail.com
ANURAG
Multi speciality Hospital.
24/7 Emergency & Critical Care Services
Pochamma Temple Lane, 1st Left,
Metro Pillar No. 1555, Chaitanyapuri, Hyd-60.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీఎస్ఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షులు కే. మహేశ్‌కుమార్

మలక్‌పేట, ఆగస్టు 14: సంక్షేమ హాస్టళ్లల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్(టీఎస్ఎస్ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మూసారాంబాగ్‌లోని టీఎస్ఎస్ఏ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఏసీబీ దాడులను స్వాగతిస్తున్నామన్నారు. నాలుగేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీలు పెంచలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, ఫలితంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజనింగ్‌తో చాలామంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

టీఎస్ఎస్‌పీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్‌కుమార్

విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న బడ్జెట్‌ని వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రిని, సాంఘిక సంక్షేమశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార సతీశ్, కోశాధికారి నారాయణనాయక్, గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ యన్నమల్ల ప్రవీణ్‌కుమార్, మత్స గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

బాటను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..

నాయబ్ తాసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న కొత్తూరు గ్రామస్తులు

కందుకూరు, ఆగస్టు 14 : నక్షా బాటను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గ్రామస్తులు బుధవారం నాయబ్ తాసీల్దారు తాజుద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 156,157 167,153 సర్వే నంబర్ల భూమిలో నక్షా బాట ఉందన్నారు. ఈ బాటను రియల్ వ్యాపారులు కబ్జా చేసి గ్రామానికి వెళ్లడానికి ఆటంకాలు కల్గిస్తున్నారని, కొంత మంది గ్రామస్తులను మచ్చిక చేసుకొని కబ్జా చేస్తున్నారని, కాపాడాలని వారు కోరారు. రియల్ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవికుమార్‌రెడ్డి, పెంటాచారి, కుమార్‌గౌడ్, సత్తయ్య, చెన్నయ్య, నర్సింహ, ఆనంద్, కుమార్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మాతృదేవోభవ అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న నాగార్జున పాఠశాల విద్యార్థులు, యజమాన్యం

బడంగ్‌పేట/వనస్థలిపురం ఆగస్టు 14 : చిన్నతనం నుంచే విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. మీర్‌పేటలోని నాగార్జున మాంటీస్సోరీ పాఠశాల విద్యార్థులు బుధవారం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులను అందజేశారు. పది క్వింటాళ్ల బియ్యం, 60 కేజీల కందిపప్పు, 30 కేజీల వంటనూనె విరాళంగా అందజేశారు. నాగార్జున పాఠశాల చైర్మన్ విఠల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఇటీవల పాఠశాలలో ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుంచి సేకరించిన సరుకులను, యజమాన్యం కలిపి అనాథాశ్రమానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలన్నారు.

వనస్థలిపురం నాగార్జున స్కూల్‌లో బుధవారం చారిటీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ లోని సేఫ్ అనాథాశ్రమానికి 4క్వింటాళ్ల బియ్యం, 30 కేజీల కందిపప్పు,ఆహార ధాన్యాలు అందజేశారు. కార్యక్రమాల్లో విద్యాసంస్థల చైర్మన్‌తో పాటు సీఏఓ శేషారావు, డీన్ రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

సేఫ్ అనాథాశ్రమంలో సరుకులు అందజేస్తున్న నాగార్జున పాఠశాల విద్యార్థులు

పెండ్లి పేరుతో అఘాయిత్యం.. నిందితుడికి 20 ఏండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ): పెండ్లి పేరుతో యువతిని నమ్మించి బలవంతంగా అత్యాచారం చేసిన నిందితుడు పాలపాటి వినోద్‌కుమార్(25)కు ఇరవైయేండ్ల జైలు, రూ. 6వేల జరిమానా విధిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా మహిళా కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అదనపు పీపీ మంజులాదేవి కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం, అంబేద్కర్‌నగర్‌కు చెందిన పాలపాటి వినోద్ కుమార్ బీ.ఫార్మసీ చదువుతూ దిల్‌సుఖ్‌నగర్‌లోని అమ్మ ఆసుపత్రి మెడికల్ షాపులో పనిచేసేవాడు. అదే ఆసుపత్రిలో పని చేసే యువతిని ప్రేమ, పెండ్లి పేరుతో లొంగదీసుకుని బలవంతంగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. కొద్దిరోజుల తరువాత ఆ యువతి పెండ్లి చేసుకోవాలని కోరగా నిందితుడు వినోద్ నిరాకరించడంతో ఆమె వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై అత్యాచారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది.

పేద విద్యార్థులకు చేయూతనందించాలి

విద్యార్థులకు టై,బెల్టులను అందజేస్తున్న నాయకులు

కందుకూరు, ఆగస్టు 14 : పేద విద్యార్థులకు దాతలు చేయూత అందించాలని మండల పరిధిలోని చిప్పలపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు కోరారు. చిప్పలపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు మామిళ్ల రాజు ముదిరాజ్, బీజేపీ గ్రామ అధ్యక్షుడు సామనేటి బాల్‌రాజ్, యువమోర్చా అధ్యక్షుడు శ్రవణ్ ముదిరాజ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బెల్టులు, టైలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. పేద విద్యార్థులను గుర్తించి ఆదుకోవాలని దాతలను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 14: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) ఎంఆర్ఐ,ఎల్‌డీ, హెచ్ఐ, ఏఎస్‌డీ కోర్సులతో పాటు పీజీడీసీఏ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

బీఈ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) అన్ని విభాగాల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఈ (సీబీసీఎస్) అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఈ (నాన్ సీబీసీఎస్) అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, వన్ టైం చాన్స్ పరీక్షలను ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని తెలిపారు.

కూతురుతో సహా తల్లి అదృశ్యం

అదృశ్యమైన జాహ్నవి, శోభ

హయత్‌నగర్, ఆగస్టు 14 : కూతురిని తీసుకుని తల్లి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం ఎస్ఐ కె.సైదులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సింగరాయకొండకు చెందిన తామిశెట్టి శోభ(22), కుమార్తె జాహ్నవి(4),కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్‌లో నివాసముంటున్నది. అయితే శోభ తన భర్త చనిపోవడంతో పింఛన్ కోసం ప్రతి నెలా సింగరాయకొండకు వెళ్లి వచ్చేది. ఈ క్రమంలో 2022, జూన్ 2న శోభ, కూతురు జాహ్నవితో కలిసి హయత్‌నగర్ నుంచి సింగరాయకొండకు బయల్దేరింది. కాగా శోభ, జాహ్నవి ఇద్దరూ తమ వద్దకు రాలేదని అక్కడే ఉన్న కుటుంబసభ్యులు తెలుపడంతో భయాందోళనకు గురై చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. తల్లీకూతురు వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని హయత్‌నగర్ పోలీసులు కోరారు.

స్వాతంత్ర్య హింస.. మాయని మచ్చ

- 'విభజన గాయాల స్మారక దినం' కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్

సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్

మన్సూరాబాద్, ఆగస్టు 14: దేశ విభజన సమయంలో ప్రజలు పడిన బాధలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా ఆగస్టు 14న (పాకిస్తాన్ ఏర్పడిన రోజు) 'విభజన విషాద స్మృతి దినం'గా నిర్వహిస్తున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకుంటూ నాడు అసువులు బాసిన లక్షలాది మందికి నివాళులర్పించడంలో భాగంగా పార్టీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో 'విభజన గాయాల స్మారక దినం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ ఓ వైపు దేశానికి స్వాతంత్ర్యం దక్కగా మరో వైపు హింసాత్మక ఘటనలు భారతీయులపై శాశ్వత మచ్చలుగా మిగిలిపోయాయని అన్నారు. ఆగస్టు 14న జరిగిన భారత విభజన మానవ చరిత్రలో ఎన్నడూ లేనంత మంది వలసలకు కారణమైందన్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే సమయంలో హింసోన్మాదానికి బలైన మాతృదేశ బిడ్డలకు యావత్ జాతి వందనం చేయాలని కోరారు. అనంతరం జనగణమన అలపించి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, పవన్‌కుమార్, నాయకులు చింతల సురేందర్‌యాదవ్, కొత్త రవీందర్‌గౌడ్, కళ్లెం రవీందర్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, కృష్ణంరాజు, యంజాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలి: ఎంపీ

వనస్థలిపురం ఇందిరానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లాలిత్యం హాస్పిటల్స్ ఉమెన్, చైల్డ్ కేర్ సెంటర్‌ను బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రైవేటు దవాఖానలు లాభాపేక్షతో కాకుండా సేవా దృక్పథంతో పని చేస్తూ పేదలకు వైద్య సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ ఎల్బీనగర్ కన్వీనర్ రవీందర్‌గౌడ్, ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ వంశీమోహన్, కొండూజు శ్రీనివాస్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలని ఎంపీకి వినతి

పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని బుధవారం ఎంఈ ఈటల రాజేందర్‌కు శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించడం వలన మన్సూరాబాద్ ప్రాంతం నుంచి వెళ్లే వాహనాలు నేరుగా ఔటర్ రింగ్‌రోడ్డుకు చేరుకుంటాయని ఎంపీకి వివరించారు. అంతేకాకుండా సుష్మ చౌరస్తా మార్గంలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఆయన వెంట సయ్యద్ ఖాశీం, ఎం. మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు

మలక్‌పేట, ఆగస్టు 14 : మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పిడమర్తి నరేశ్‌కు మైత్రీకమిటీ సభ్యులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. మలక్‌పేట మైత్రీకమిటీ కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు అరుణ్‌కుమార్, నాగిరెడ్డి, అన్వర్, పాషా, నర్సింగ్‌గౌడ్ తదితరులు పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖకు మైత్రీకమిటీ సభ్యులు అందిస్తున్న సహకారం కొనియాడదగినదని అన్నారు.

న్యాయవాదుల నిరసన

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ):బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టుల న్యాయవాదులు బుధవారం జాతీయ జెండాలతో నిరసన తెలిరు. కార్యక్రమంలో తెలంగాణ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పీతం ప్రదీప్‌కుమార్, నర్సింగోజు నరేశ్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు రావినూతల శశిధర్,బీజేపీ లీగల్ సెల్ నాయకులు అశోక్, గురవయ్యగౌడ్, విజయ్‌నాయక్, రంగా ప్రవీణ్, నర్సింగ్‌రావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

- పలుచోట్ల జాతీయ పతాకాల పంపిణీ

ఎల్బీనగర్, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలను ఘనంగా జరుపుకునేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. హర్ ఘర్ తిరంగా పేరుతో బుధవారం పలువురు జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాలను ఎగురవేసేందుకు అందరూ సిద్ధం అవుతున్నారు. గత రెండు రోజులుగా ప్రజలు తమ నివాసాలపై జాతీయ పతాకాలను ఎగురవేస్తున్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణకు కూడళ్లు, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను సుందరంగా ముస్తాబు చేశారు.

మోహన్‌నగర్‌లో జాతీయజెండాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకుడు యశ్వాల్‌గౌడ్

ఇంటిపై జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి

త్రివర్ణ పతాకం జాతీయతాభావాన్ని పెంపొందిస్తుంది : కార్పొరేటర్

మలక్‌పేట : ఇంటింటిపై ఎగురవేసే త్రివర్ణ పతాకం అందరిలో జాతీయతాభావాన్ని పెంపొందిస్తుందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి అన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా బుధవారం కృష్ణతులసీనగర్‌లోని తమ ఇంటిపై కార్పొరేటర్ జాతీయ ప